క్లుప్తంగా

ల్యాప్‌టాప్ బహూకరణ



ల్యాప్‌టాప్ బహూకరిస్తున్న పోచంపల్లి అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన సిరికొండ భువనకృతికి ఆదివారం టీఆర్ ఫౌండేషన్ తరఫున పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ ల్యాప్‌టాప్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో బింగి భిక్షపతి, టీఆర్ యువసేన సభ్యులు ప్రవీణ్, మల్లేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



వలిగొండ : మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలీ సంఘం పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ ని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా గంజి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా సాయిని యాదగిరి, ఉపాధ్యక్షులుగా దొంత శ్యామ్ సుందర్, కందగట్ల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా రచ్చ సంతోష్, కోశాధికారిగా నామాల జగన్మోహన్, సహాయ కార్యదర్శిగా ఎక్కలదేవి శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి యలగందుల లెనిన్, సభ్యులుగా పెండెం విగ్నేష్ , గంజి ఉపేందర్, గర్దాస్ మనోహర్, బడుగు లింగస్వామి ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, గంజి నారాయణ, దొంత శంకరయ్య, జెల్ల నరేందర్, అయిటిపాముల కుమార్, ప్రభాకర్, రవీంద్ర, బాలనర్సింహ, భూమయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణంలోని కృషి ఐటీ కళాశాల ఆవరణలో ఆదివారం కుమ్మరి సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా దరిపల్లి ప్రవీణ్‌కుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండలు వెంకటేశం, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నాగటి యాదయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 48వేల చెక్కును ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆవుల నర్సింహ, కందిమల్ల గోపాల్‌రెడ్డి, ఆవుల సత్యనారాయణ, నోముల ప్రవీన్, క్రాంతి, నోముల యాదగిరి, ఆవుల పర్వతాలు, నోముల స్వామి, విష్ణు, సుర్వి సతీష్, రామచంద్రం, యాదయ్య, పర్వతాలు, సుర్వి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పణ

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10వ వారం జ్ఞానమాల నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఎమ్మార్పీస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు, మాజీ సర్పంచ్ ఇస్తారి, బుషపాక మల్లేశం, ఆంజనేయులుగౌడ్, శ్రీశైలం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

గణపతి తోరణ పూజ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఆదివారం గణపతి తోరణ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యాడపు అజిత, ముటుకుల్లోజు నీరజ, ముత్యాల రామనర్సమ్మ, బొడ్డు నిర్మల, వనం మమత, వీసం నిర్మల, బొబ్బిళ్ల సుజాత, కొంపల్లి లక్ష్మి, సూరోజు శోభారాణి, బైరు మహేశ్వరి, జమాల్‌పురం రుక్కుంబాయి, వీరమళ్ల అశ్విని పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్ల పరిశీలన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సర్వీస్ రోడ్లను ఆదివారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్వీస్‌రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండి.పాష, సైదులు, రాగీరు కిష్టయ్య, బండారు నర్సింహ, దశరథ, ధర్మారెడ్డి, స్వామి, దాసు, ఐలయ్య పాల్గొన్నారు.

ఆలేరులో గుర్తుతెలియని యాచకుడు మృతి

ఆలేరు : గుర్తుతెలియని యాచకుడు మృతి చెందిన సంఘటన ఆలేరు పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఎస్‌ఐ వినయ్ తెలిపిన వివరాల ప్రకారం..జనగాం నుంచి ఆలేరుకు ఇటీవల వచ్చినట్టు భావిస్తున్న సుమారు 60 ఏళ్ల వయసు ఉన్న గుర్తుతెలియని యాచకుడు పట్టణంలోని శ్రీకనకదుర్గమ్మ గుడి సమీపంలో మృతి చెందినట్టుగా గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని పట్టణ అధ్యక్షులు గోళి సంతోష్‌రెడ్డి అన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఎయిమ్స్ వద్ద సోమవారం నిర్వహించనున్న శాంతియుత నిరసన దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు.

కంకర పరిచారు.. బీటీ మరిచారు

- వడపర్తి – చీకటిమామిడి రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం
- ప్రారంభించి ఆరు నెలలైనా అంతంత మాత్రంగానే పనులు
- అవస్థలు పడుతున్న వాహనదారులు



కంకరపరిచి వదిలేసిన వడపర్తి - చీకటిమామిడి రోడ్డు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామం నుంచి భువనగిరి మండలం వడపర్తి గ్రామం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రోడ్డు విస్తరణ కోసం ఉన్న రోడ్డును తవ్వి, కంకర పోసి వదిలేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల అలసత్వం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

రూ. 18 కోట్ల వ్యయంతో..

మండలంలోని చీకటిమామిడి గ్రామం నుంచి భువనగిరి మండలం వడపర్తి గ్రామం వరకు సుమారు 11కిలో మీటర్ల రోడ్డును విస్తరించేందుకు ఆర్ అండ్‌బీ నుంచి 2024లో రూ.18కోట్లు మంజూరయ్యాయి. దీంతో 2024న మార్చిలో పనులకు శంకుస్థాపన చేశారు. కాగా ఈ ఏడాడి ఫిబ్రవరిలో పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ పనులు మాత్రం పూర్తి కాలేదు. కంకర వేసి వదిలేయండో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనాలు అదుపుతప్పి పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షం వచ్చిందంటే ఎక్కడ ఎ గుంత ఉందో, ఎందులో పడతామేమోనని వాహనదారులు భయపడిపోతున్నారు. మిగతా సమయంలో రోడ్డుపై లేస్తున్న దుమ్ముధూళి మధ్య రాకపోకలు సాగిస్తూ అవస్థలు పడుతున్నారు. పెద్ద వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ము లేచి వెనక వచ్చే వాహనదారుల కళ్లల్లో పడి ఇబ్బం దులు పడాల్సి వస్తుంది. రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం లేకుండా వేగంగా చేస్తే కొంతమేర అవస్థలు తప్పుతాయని వాహనదారులు చెబుతున్నారు.

అస్తవ్యస్తంగా సీసీ పనులు..

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మర్యాల గ్రామంలో సీసీరోడ్డు పనులు ఇష్టారాజ్యంగా చేపట్టడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. సీసీరోడ్డు వెంట మట్టి పోయకపోవడంతో రోడ్డు వెంట ఉన్న ఇళ్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాత రోడ్డును తవ్వకుండా కంకర పోసి 12ఇంచుల పరిమాణంలో సీసీ రోడ్డును నిర్మించడంతో రోడ్డు పక్క ఉంటున్న ఇళ్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు కు ఇరువైపులా మురుగు కాలువలు కూడా నిర్మించలేదని పలువురు వాపోతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డు విస్తరణలో భాగంగా మా గ్రామంలో సీసీ రోడ్లు వేశారు. సీసీ రోడ్డును ఇళ్ల నిర్మాణం కంటే రోడ్డు ఎత్తుగా వేశారు. మురుగు కాలువలు సరిగా లేక ఇళ్లలోకి మురుగు నీళ్లు వస్తున్నాయి. రోడ్డు విస్తరణ పనులు నెమ్మదిగా నడవడంతో మట్టి ,కంకర పరిచిన రోడ్డు ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు జారి పడి ప్రమాదాలు జరుగుతున్నాయి.

– బింగి మహేందర్, మర్యాల

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించాం

రోడ్డు విస్తరణ పనులు నెమ్మదించిన మాట వాస్తవమే. సదరు కాంట్రాక్టర్‌కు పనుల్లో వేగం పెంచాలని సూచించాం. ఇటీవల కురుస్తున్న వర్షాలతో కూడా విస్తరణ పనులు అడ్డంకిగా మారాయి. నిబంధనల ప్రకారమే మర్యాల గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణం జరుగుతుంది. గ్రామంలో గల కొన్ని పాత ఇళ్లకు రోడ్డు ఎత్తుగా మారింది. నూతనంగా నిర్మించిన ఇళ్లకు ఎలాంటి ఇబ్బంది లేదు.

– భరత్, ఆర్అండ్‌బీ ఏఈ

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని కంచల్‌తండాలో ఏర్పాటు చేసిన డీ ఫ్లోరైడ్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. కంచల్ తండా గ్రామంలో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో కా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, డైరెక్టర్లు దేశెట్టి చంద్రశేఖర్, శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీహరి నాయక్, మాందాల రామస్వామి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ మోకు మధుసూధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మాజీ సర్పంచ్‌లు శ్రీరాములు నాయక్,తిరుమల కవిత, యాంజాల కళ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ధనావత్ సునీత,యావపూర్ రాజు నాయక్, జూపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల మండలానికి సాగునీరు అందిస్తాం



మాట్లాడుతున్న ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, చిత్రంలో విప్ అయిలయ్య

గుండాల : దేవాదుల ప్రాజెక్ట్‌తో గుండాల మండలానికి సాగు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలతో మండలంలోని చెరువులు, కుంటలను నింపుతామన్నారు. గత ప్రభుత్వం రూ.8లక్షల కోట్లు అప్పులు చేసిందే తప్పా అభివృద్ధి చేయలేదన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం, పీఎంలతో కొట్లాడుతానన్నారు. ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తున్న తెలిపారు. ప్రాథమిక వైద్య కేంద్రంలో 24గంటల వైద్యం అందేలా చూస్తామన్నారు. విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖలో ఖాళీగా 1600 పోస్టులను భర్తీ చేశామన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, దశరథ గుప్త, దార సైదులు, అయిలయ్య, ప్రకాష్, డాక్టర్ హైమావతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఆదివారం 1989 – 90బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏడుకొండలు, కల్పలత, వెంకటేశ్వర్లు, యాదయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌లు, శ్రీరాములు, మోహిద్దీన్, రవీందర్, జలందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మర్రి మనోహర్‌రెడ్డి, రామకృష్ణ, సుదర్శన్, రాము, ఏడుకొండలు, మల్లేష్, రాజేష్, సంతోషకుమారి, సురేష్, కిషోర్, కత్తుల భాస్కర్, సైదులు, రాజశేఖర్‌రెడ్డి, జయప్రకాష్, వేణుగోపాల్, వీరంజనేయులు, భావనబూషి, నరిసింహ, నాగరాజు పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలి



ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏపూరి సోమన్న

యాదగిరిగుట్ట: వడ్డె ఓబన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 19న వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ వేడుకను ఘనంగా నిర్వహించాలన్నారు. రైతులతో కలిసి కోవెలకుంట్లలో కచేరిని కూలగొట్టిన చరిత్ర ఓబన్నకు ఉందని, ఓబన్న చరిత్రను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి సమాజంలో ఆర్థిక, రాజకీయ, వ్యాపార రంగాల్లో అభ్యున్నతి సాధించేందుకు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి జిల్లా కేంద్రంలో ఎకరం భూమిలో వడ్డెర భవనం నిర్మించాలన్నారు. యాదగిరిగుట్టలో వడ్డెర ధర్మసత్రం నిర్మించేందుకు ఎకరం భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు శివరాత్రి దానయ్య, జిల్లా అధ్యకుడు పల్లపు బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్, సలహాదారుడు వల్లెపు నరేష్, పట్టణ అధ్యక్షుడు ఆలకుంట్ల శ్రీను సంఘం నాయకులు శివరాత్రి స్వామి, బోదాసు మహేష్, పల్లపు నగేష్, దండ్ల వెంకటయ్య, భాను, ఎస్. మల్లేష్, ఎస్. శివ, ఎస్. గణేష్, మహేష్, పోశయ్య, ఆలకుంట్ల రాజు, వల్లపు రవి, కొమ్మరాజుల నర్సింహా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్‌పై గుంతలు పూడ్చివేత



ట్యాంక్‌బండ్ రోడ్డుపై గుంతలు పూడుస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో పెద్ద చెరువు ట్యాంక్‌బండ్‌పై ఏర్పడిన గుంతలను ఆదివారం కోక బీఆర్ ఫౌండేషన్ సభ్యులు పూడ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కోక భిక్షం, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న నిర్వాహకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి , ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక గాంధీ నగర్ ఖిలా వద్ద శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవద్గీత గీతా పారాయణం చేసి అనంతరం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రిన్స్ చౌరస్తా నుంచి పట్టణంలోని పలు విధుల గుండా కోలాటాలు, భక్తి గీతాలను ఆలపిస్తూ ఊరేగింపుగా వెళ్లారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బీరకాయల దేవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిబంధనలు విస్మరిస్తున్న బీజేపీ

భువనగిరి : రాజ్యాంగ నిబంధనలను బీజేపీ విస్మరిస్తుందని ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబ్బాస్ అన్నారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షలు ఓట్లు తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం పట్టణంలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని ప్రజాస్వామ్య ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఖూనీ చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు బర్రె జహంగీర్, ఎంఏ ఇక్బాల్, కొండమడుగు నర్సింహ, రామకృష్ణ, షేక్‌మీరా, హమీద్ పాష, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, దయ్యాల నర్సింహ, అంజయ్య, వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ నూతన భవనం నిర్మించాలి

ఆలేరు : ఆలేరులో మున్సిపల్ నూతన భవనం నిర్మించాలని అఖిల పక్ష కమిటీ కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో అఖిల పక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత మున్సిపల్ భవనం కూల్చివేసి మూడేళ్లవుతున్న కొత్త భవనంతో పాటు మడిగెల నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో మున్సిపల్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు విషయంలో వివక్ష చూపడం తగదన్నారు. అధికారిక కార్యక్రమాలన్ని ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు రాచకొండ జనార్దన్, నందగంగేష్, చెక్క వెంకటేష్, కామిటికారి అశోక్, బాంబే రవి,సముద్రాల సత్యం, ఎక్కిరి సహదేవ్, కమిటీ సభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ‘సీపీఎం పోరుబాట’



చౌటుప్పల్ రూరల్ : ధర్మాజీగూడెంలో మురుగు కాల్వను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు



భువనగిరి : రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు



ఆలేరురూరల్ : గుండ్లగూడెం రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. ఆదివారం మండలంలోని హన్మాపురం, వడపర్తి గ్రామాల్లో సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వడపర్తి నుంచి చీకటిమామిడి వరకు రెండు వరుసల రోడ్డు పనులు పూర్తి చేయాలని భాగంగా రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు పాండాల మైసయ్య,ఎల్లయ్య, అంజయ్య, మల్లేష్, రాజేశ్వర్,నాగరాజు, మధు, బాలరాజు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు డిమాండ్ చేశారు. మండలంలోని, ధర్మాజీగూడెం గ్రామంలో ఆదివారం సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం మాట్లాడుతూ భూగర్భ జలాలను కలుషితం చేస్తున్న పరిశ్రమలపై చర్య తీసుకోవాలన్నారు. గ్రామంలో డ్రెయినేజీ లేక దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ స్టేజీ నుంచి దోతిగూడెం వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారి రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారని సీసీరోడ్లు నిర్మించాలని కోరారు. ఇందిరమ్మ అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కొంతం శ్రీనివాస్‌రెడ్డి,డివైఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు సామిడి నాగరాజురెడ్డి,నాయకులు పగిళ్ళ శశిరేఖ,ఫక్కిరు పెంటారెడ్డి,జంగం అంజయ్య,జంగం రాములు,ఐతరాజు సోమయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

ఆలేరురూరల్ : గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల అధ్యక్షుడు దూపటి వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి పెంబర్తి మీదుగా జాతీయ రహదారికి ఉండే లింక్ రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, గ్యార భాస్కర్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, లాలు, నర్సయ్య, శ్రీహరి, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సంతకాల సేకరణ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు మాట్లాడుతూ గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. గ్రామంలో నెలకొన్న డ్రెయినేజీ, రోడ్లను నిర్మించాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు నోముల కృష్ణారెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి, నాయకులు వారాల వీరారెడ్డి, ఎర్రబొల్ల వెంకటేశం, జనార్ధన్ రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళి



భువనగిరి : సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సంస్థాన్ నారాయణపురంలో..

భువనగిరి : మాజీ ఎంపీ, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి సంతాపంగా మండలంలోని బస్వాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, పార్టీ నాయకులు దాసరి లక్ష్మయ్య, చిక్కుల భిక్షపతి, ముసునూరి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, చిక్కా వెంకటేశం, బిజయకుమార్, బాలనర్సయ్య, మల్లయ్య, వెంకటనర్సు, రామచందర్, అన్నంపట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మాజీ ఎంపీ, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి సంతాపంగా ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జీ.శ్రీనివాసాచారి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, చింతకాయల నర్సింహ, కొంగరి మారయ్య, సుదర్శనాచారి, నెలికంటి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

గుండాల : మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు కలిమెల నర్సయ్య, శ్రీనివాస్, ఉదయ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శనలో పాల్గొన్న బాలికలు

భువనగిరి : మండల పరిధిలోని రాయగిరిలోని మిని శిల్పారామంలో ఆదివారం రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్‌లోని మంజీర డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన పలువురిని అలరించింది. యాదాద్రి క్షేత్రానికి వచ్చిన భక్తులు తిరిగి ప్రయాణంలో మిని శిల్పారామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శన కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం చెరువులో బోటు షికారు చేస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో రేణుకప్రభాకర్ ,ప్రణతి, గీతిక, రితిక, దీపిక, దేవిక, లాస్య, శ్రావణి, మేఘన పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని విజ్ఞాన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు అన్నారు. ఆదివారం యూనివర్సిటీ ప్రాంగణంలో విజ్ఞాన్స్, శ్రీవశిష్ట కళాశాలల భాగస్వామ్యంతో నిర్వహించిన క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. క్రికెట్, వాలీబాల్ విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వశిష్ట జూనియర్ కళాశాలల జీఎం వంశీచంద్ర, అసోసియేటెడ్ డీన్ రాఘవేంద్ర, ప్రిన్సిపల్స్ సతీశ్, రంజిత్, డాక్టర్ సునిల్, డాక్టర్ సయ్యద్ మహమూద్, ఆయా విభాగాల డీన్లు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం

ఆలేరురూరల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదివారం గ్రామ గౌడ సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు దంతూరి వెంకటేష్‌గౌడ్, నోముల చందు, పల్లె రాజాలు, ఐలి ఆంజనేయులు, లోడె రాములు, దంతూరి స్వామి, సంతోష్, నర్సింహులు, లింగం, రవి తదితరులు పాల్గొన్నారు.

బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామంలో ఆదివారం వీరభద్ర స్వామి బోనాల మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కల్కురి ముత్యాలు, చంద్రయ్య, వెంకటేశం , రాములు, వాసు, లక్ష్మణ్, రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

బొమ్మలరామారం : సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బ్రహ్మాచారి, రమేష్, బాలకృష్ణ, బల్‌రామ్, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.